# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



గురువారం 15 మే 2025


### వేసవి సెలవులు దృశ్య

## విద్యార్థులపై తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.

మైదుకూరు, మే 14, ప్రభాతవార్త:



మైదుకూరు మండలం లింగాలదిన్నె మరియు ఉత్సలవరం గ్రామాలలో గ్రామసభ నిర్వహించి పిల్లలు, పెద్దలు, వేసవి సెలవులు ఉండడంతో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తల్లిదండ్రులు తీసుకోవాలని అంతేకాకుండా పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారని ప్రత్యేకంగా కుటుంబ సభ్యులు చొరవ తీసుకోవాలని నియోజకవర్గంలో బ్రహ్మంగారిమఠం మండలంలోని మల్లేపల్లి దగ్గర జరిగిన సంఘటన మళ్లీ ఇలాంటి సంఘటన జరగకుండా ఈతకు వెళ్లకుండా వారిపై అవగాహన కల్పించాలని ఇవే కాకుండా గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే ముందస్తుగా పోలీసుల దృష్టికి తీసుకు రావాలని గొడవలు లేకుండా ప్రశాంత మైన వాతావరణంలో జీవించాలని మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె. రమణా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### చెరువుల వద్దకు

## పిల్లలను పంపవద్దు

దువ్వూరు, మే 14, ప్రభాతవార్త:

మండలంలోని దువ్వూరు, చింతకుంట, చల్లబసాయి పల్లె తెలుగు గంగ రిజర్వాయర్ వద్ద నీళ్లు ఉన్నాయని అక్కడికి ఈత కొరకు తమ పిల్లలను పంపవద్దని ఎస్ఐ వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయా చెరువుల వద్ద పిల్లలు రాకుండా ఇరిగేషన్ అధికారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అక్కడ నీటిలో దిగితే ఎటువంటి ప్రమాదాలు జరుగుతాయో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇరిగేషన్ అధికారులు బాధ్యతగా తీసుకొని అక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే దువ్వూరు, చింతకుంట చెరువుల్లో నీటి గుంతలు ఉన్నాయని వాటి వల్ల కూడ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# సొంత జిల్లాలో జగన్‌కు షాక్

### కడప మేయర్ సురేష్ బాబుపై అనర్హత వేటు

### కడప ఎమ్మెల్యే మాధవి ఫిర్యాదుతో విచారణ

### కుర్చీపోరుతోనే సురేష్ బాబుకు షాకా?

రాజంపేట అర్బన్, మే14 ప్రభాతవార్త

కడప మేయర్ కొత్తమద్ది సురేష్ బాబుపై అర్హత వేటు వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. అభివృద్ధి పనుల్లో అవకతవకలు, పురపాలక చట్టం లోని నిబంధనలు ఉల్లంఘించడంతో సురేష్ బాబును మేయర్ ను పదవి నుంచి తొలగించినట్లు జీవో ఆర్ టి నెంబర్ 446 లో పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు . జిహెచ్ఎంసి ఆక్ట్ 1955 ప్రకారం అనర్హత వేటు పడింది.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప మేయర్ సురేష్ బాబు ప్రభుత్వానికి ఇచ్చిన వివరణ కూడా సంతృప్తికరంగా కూడా లేదు. కోర్టు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు.కుటుంబ సభ్యులకు చెందిన ఎమ్మెస్ వర్ధిని కన్స్రక్షన్ పేరుతో కడపలో పనులు చేసినట్లు అభియోగాలు మొదట నమోదయ్యాయి. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విచారణలో నిర్ధారణయ్యాయి. మంగళవారం మున్సిపల్ శాఖ కార్యదర్శి ఎదుట మేయర్ సురేష్ బాబు విచారణకు హాజరై వివరణ ఇచ్చారు. ఈ వివరణకు పురపాలక శాఖ సంతృప్తి చెందలేదు. వివరణ ఇచ్చిన 24 గంటల్లోనే అనర్హత వేటు వేస్తూ జీవో విడుదల జారీ అయింది.నోటిఫికేషన్ విడుదల చేసిన రెండు వారాల తర్వాత అనర్హత వేటు అమలులోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇకపోతే సురేష్ బాబుకు కుర్చీ పోరే కొంప



ముంచిందని కడప రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ఎందుకంటే వైసీపీ హయాంలో కడప కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం ఎప్పుడు జరిగినా పక్కనే ఓ ఎమ్మెల్యేకు కుర్చీ వేసేవారు. అదేవిధంగా తనకు కూడా కృషి చేయాలని కడప ఎమ్మెల్యేగా గెలిపించిన ఆర్ మాధవి పట్టుబట్టింది. అందుకు సురేష్ బాబు ససేమిరా అన్నారు. అప్పటినుంచి సురేష్ బాబును మాధవి దెబ్బ కొట్టేందుకు అవకాశం కోసం వెతికింది. అభివృద్ధి పనుల్లో అవకతవకలు, సొంత కుమారుడు, భార్య పేరుతోనే నిర్మాణ సంస్థను ప్రారంభించి ఆ సంస్థ పేరుతోనే పనులు చేయడం మాధవికి ఒక అస్త్రంగా దొరికింది. ఈ అస్త్రాన్ని మాధవి సంధించి సఫలీకృతమైంది. మేయరుగా తన పీఠాన్ని కాపాడుకునేందుకు నాడు పక్కన ఓ కుర్చీ వేయడం, రాజకీయాల్లో స్వపక్షానికి ఒక రూలు, ఇతరులకు మరో రూలు పాటిస్తే ఇలాంటి సమస్యలే కొని తెచ్చుకున్నట్లు అవుతుంది. ఏది ఏమైనా ఇంకా పది నెలలు పదవి కాలం ఉన్న సురేష్ బాబుకు అర్హత వేటు పడడం కడప రాజకీయాల్లో సంచలనంగా మారింది. ముఖ్యంగా జగన్ సొంత జిల్లాలో ఆయనకు అతి సన్నిహితంగా ఉండే సురేష్ బాబు పై వేటు పడడం వైసిపి షాక్ గా మారిందని చెప్పవచ్చు.

### ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో

## ముద్దాయికి ఐదేళ్లు జైలు శిక్ష

6 లక్షల రూపాయల జరిమానా... ఎర్రచదనం ప్రత్యేక కోర్టు తీర్పు

రాజంపేట అర్బన్, మే 14 ప్రభాతవార్త



ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ఓ ముద్దాయికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,6 లక్షల రూపాయల జరిమానా విధిస్తూ ఎర్రచదనం ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది.దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే 11.1.2021 తేదీన రాత్రి సుమారు 7:20 గంటలకు గుర్తు తెలియని కొంత మంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేస్తున్నారని పక్కా సమాచారం రావడంతో అప్పటి వాయల్పాడు ఎస్ఐ యు. వెంకటేశ్వర్లు తన సిబ్బందితో వెళ్లి వాహనాలు తనిఖీ చేపట్టారు. వాయల్పాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుపతిమదనపల్లి రహదారి ఎన్ హెచ్ 71 విఠలం గ్రామానికి దగ్గర, వెంకటేశ్వర స్వామి పాదాలు దేవాలయం ముందర తిరుపతి వెపు నుండి మదనపల్లె వైపు ఒక స్కార్పియో వాహనం అతివేగంతో రాగా యస్ఐ, సిబ్బంది వాహన్నాని ఆపేందుకు ప్రయత్నం చేసారు. వాహన డ్రైవర్ వాహనాన్ని కుడివైపుకు తిప్పి రహదారి పక్కనున్న చింతచెట్టు కు డీ కొట్టాడు. అప్రమత్తమైన పోలీసులు స్కార్పియో వాహనాన్ని, ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. ఈ కేసు కు సంబంధించి యస్ఐ సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. ప్రస్తుతం ముగ్గురిలో మొదటి ముద్దాయి గుండ్లూరు చంగల్ రెడ్డి, మూడో ముద్దాయి దళాలి నారాయణరాజు కేసు విచారణ జరుగుతున్న సమయంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఈ కేసు తిరుపతి ఆర్ఎస్ఎస్ స్పెషల్ కోర్టు విచారణ చేపట్టింది. వాదోపవాదాలను విన్న తర్వాత కోర్టు శిక్షను ఖరారు చేసింది. ఈ కేసులో రెండో ముద్దాయి పీలేరు మండలం మారం రెడ్డి గారి పల్లె చెందిన అరవ వెంకట ఆదినారాయణ రాజుకు అన్ని కోణాల్లో విచారించిన ఆర్ఎస్ఎస్ ఏడిజె కోర్టు తిరుపతి జిల్లా అడిషనల్ న్యాయమూర్తి ఏ.నరసింహమూర్తి ముద్దాయికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 6 లక్షల రూపాయల జరిమానా తీర్పు ప్రకటించారు.జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ముద్దాయిలకు శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలకృష్ణమనాయుడు, అప్పటి దర్యాప్తు పోలీసు అధికారులను. సాక్షియులను సమయానికి కోర్టుకు హాజరు పరిచిన, వాయల్పాడు కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ (946) ఎన్.రమేష్, కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్ (1382) కె. శ్రీనివాసులను అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు అభినందించారు.ఎర్రచందనం అక్రమ రవాణా చేసే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## మద్యం అనర్థాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించండి





కడప, మే 14: ప్రభాతవార్త

మద్యం తాగడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా శ్రీధర్ చెరుకూరి ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో కేర్ (కమిటీ ఫర్ ఆల్కహాల్ అవేర్నెస్ అండ్ రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్)కార్యక్రమం పై జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఆల్కహాల్ వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో కేర్ కమిటీ ఏర్పాటయిందన్నారు. ప్రతి మద్యపాన వినియోగదారునికి వాటి వలన కలిగే అనారోగ్య సమస్యలను తెలియజేసే విధంగా మద్యం షాపుల్లో పంప్లీట్లు అందజేయాలని అధికారులకు సూచించారు. బాధ్యతాయుతమైన మద్యపాన వినియోగంపై అవగాహన సదస్సులు, చర్చా గోష్టులు, మాబ్లు, ప్రదర్శనలు, మద్యపానం లేని జీవిత ప్రయోజనాలను తెలిపే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆల్కహాల్ సంబంధిత చట్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో మద్యపాన వినియోగంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. మైనర్లకు మద్యం విక్రయిస్తే మద్యం షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రులలో ఆల్కహాల్ సంబంధిత ఆరోగ్య సమస్యలపై జిల్లా ఆరోగ్యశాఖ అవగాహన సెమినార్లు నిర్వహించాలన్నారు. డి అడిక్షన్ కేంద్రాల ద్వారా కౌన్సిలింగ్ తో పాటు వారిలో మార్పు తేవాలన్నారు.పాఠశాల కళాశాలలో ఆల్కహాల్ వ్యతిరేక అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు. యువతలో ఆల్కహాల్ దుష్ప్రభాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. వెనుకబడిన వర్గాల్లో పద్యపాన వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు యువతలో నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించే విదంగా కృషి చేయాలన్నారు.

ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మద్యపాన వినియోగం వల్ల కలిగే ఆనారోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్ర భావాలను వివరించాలని అన్నారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా కమిట్మెంట్ తో అధికారులు పనిచేయాలన్నారు.గ్రామాల్లో బెల్ట్ షాపులపై గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా యువతలో మద్యాపాన వినియోగంపై కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరియు కేర్ కమిటీ సభ్యుల సూచించిన సలహాలు తీసుకొని మద్యపాన వినియోగంపై గట్టి చర్యలు చేపడతామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్, డిఇఒ శంషుద్దీన్, జిల్లా విద్యా ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ డా.హిమాదేవి, సూపరిండెంట్ ఆఫ్ సైక్రియాటిస్ట్ డా.వెంకట రాముడు,జనరల్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ జమున, మనబంధు ఫౌండేషన్ శివారెడ్డి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రామచంద్రారెడ్డి,ఎక్సైజ్ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఐదు చిన్నారుల మృతదేహాలు లభ్యం

బ్రహ్మంగారిమఠం మే 14 ప్రభాతవార్త



మృతదేహాలు వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

బ్రహ్మంగారిమఠం మండలంలోని మల్లేపల్లి గ్రామంలోని చెరువులో మంగళవారం సుమారు మూడు గంటల ప్రాంతంలో ఐదుగురు చిన్నారులు ఈతకు వెళ్లారు. చిన్నారులు సాయంత్రానికి ఇంటికి రాకపోయేసరికి వారి కుటుంబ సభ్యులు వెతుకులాడుతుండగా చెరువు గట్టు పైన చెప్పులు వారి బట్టలు ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు గజ ఈతగాలను ఫైర్ సిబ్బందిని పిలిపించి చెరువులు చిన్నారుల మృతదేహాల కోసం గాలింపు చర్యలు చేపట్టారు .మంగళవారం రాత్రి సుమారు 11:30 గంటల ప్రాంతంలో ఐదుగురు చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి అక్కడికి వచ్చిన బంధువులు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా వినిపించుటతో రోదనలు తో శోకసముద్రమయ్యది. చిన్నారులు వేసవి సెలవుల కోసమని అవ్వగారూరైన మల్లేపల్లికు ఆళ్లగడ్డ మండలం బోధనం గ్రామానికి చెందిన చరణ్ (15) పార్థు (12) జమ్మలమడుగు మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన హర్ష (12) మల్లేపల్లికి చెందిన దీక్షిత్(12) కాషాయం మండలం మల్లేరు కొట్టాల గ్రామానికి చెందిన తరుణ్ (10) చిన్నారులు మృతి చెందారు.చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యే వరకు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ రూరల్ సిఐ శివశంకర్ సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఇంకా ఎస్సైలు పోలీస్ బృందం అక్కడే ఉన్నారు. చిన్నారుల మృతదేహాలను బద్వేల్ పోస్టుమార్టం నిమిత్తం మంగళ వారం రాత్రి బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చంద్రన్న సారథ్యంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట

రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు







సుండుపల్లి, మే14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాయవరం జి రెడ్డివారిపల్లె గ్రామాలలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు పర్యటించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రాయవరం గ్రామం జంగంపల్లి నందు మరియు జి రెడ్డి వారి పల్లి గ్రామం కోనంకి వాండ్లపల్లె నందు ప్రజలు అడిగిన వెంటనే వారి కోరిక మేరకు వేసవిలో త్రాగునీటి కొరకు శాశ్వత పరిష్కార దిశగా బోరు వేయుటకు పూజలు నిర్వహించారు. మరియు కొనంకి వాండ్ల పల్లెలో మినీ గోకులం నిర్మించుటకు భూమి పూజ చేశారు. రెండు గ్రామాలలో జగన్మోహన్ రాజు చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరూ బ్రహ్మరథం పట్టారు. డప్పు వైద్యాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీఐ వరప్రసాద్, సుండుపల్లె ఎస్సై శ్రీనివాసులు, మండల టిడిపి అధ్యక్షుడు , సర్పంచులు, మాజీ సర్పంచులు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన వైసిపి ఎమ్మెల్సీ జకియా ఖానం

రాజంపేట అర్బన్, మే14 ప్రభాతవార్త

ఉమ్మడి కడప జిల్లాలో వైసిపికి మరో షాక్. నిన్నటి వరకు వైసిపి ఎమ్మెల్సీగా గవర్నర్ కోటాలో పదవిని పొందిన రాయచోటికి చెందిన మైనార్టీ నాయకురాలు వైసిపి కి గుడ్ బై చెప్పింది. వైసిపి ఇచ్చిన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసింది. బుధవారం విజయవాడ బిజెపి కార్యాలయంలో ఆమె ఆ పార్టీలో చేరింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి బిజెపి కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఘనంగా ఆహ్వానించింది. పార్టీలో చేరిన జఖియా ఖానమ్ కు రాష్ట్ర మంత్రి సత్య కుమార్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు అభినందనలు తెలియజేశారు. అందరి నాయకులతో కలిసి పని చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. రాజంపేట, రాయచోటి పార్టీ నాయకులతో కలిసి ముందుకు వెళ్తానని ఈ సందర్భంగా పలువురు నేతలకు ఫోన్ చేసి ఆమె తెలియజేశారు.



ఎమ్మెల్సీ జకియా ఖానంకు బిజెపి కండువా కప్పుతున్న రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి

## అయిదుగురు బాలురు మృతిపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి

కడప, మే 14: ప్రభాతవార్త

ఈత కోసం చెరువులు దిగి అయిదుగురు బాలురు మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు తన సానుభూతి వ్యక్తంచేశారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మంత్రి సవిత వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లెలో చెరువులో ఈతకు దిగి తరుణ్, చరణ్, పార్థు, హర్ష, దీక్షిత్, తరుణ్ యాదవ్ మృత్యువాతపడడంపై మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. సెలవులకు వచ్చిన బాలురు ఇలా ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు మంత్రి సానుభూతి వ్యక్తంచేశారు. బాలుర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వపరంగా అండగా ఉంటామని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవులు కావడంతో, విద్యార్థులు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమ పిల్లలను చెరువులు, నీటి గుంతలు, నదులు, ఇతర నీటి ప్రవాహాలకు దూరంగా ఉండేటట్లు చూడాలని మంత్రి సవిత సూచించారు.



# అమ్మాయి తలలో పేలా?



చదరువుతున్నా, నిద్రపోతున్నా కొంత మంది చిన్న పిల్లలు అసంకల్పితంగా తలను గోక్కుంటూనే ఉంటారు. పేల సమస్యే ఇందుకు కారణం. చిన్నారి మనస్వి జుట్టేమో ఎప్పుడూ నిర్జీవంగానే కనిపిస్తుంది. తల దువ్వుతుంటే చాలు చుండ్రు పొట్టులా రాలుతుంది. పిల్లల కురులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియక సతమతమవుతుంటారు చాలామంది తల్లులు. అలాంటివారికోసమే ఈ చిట్కాలు.

**తడి లేకుండా..** ఆటపాటల్లో మునిగి తేలే చిన్నారులకు చెమట ఎక్కువగా పడుతుంది. పనుల ఒత్తిడో, తరవాత మాట వినరనే అనుమానమో చాలామంది తల్లులు.. తలస్నానం చేశాక తడి పూర్తిగా ఆరకుండానే రబ్బరు బ్యాండ్ పెట్టేస్తారు. ఇలా చేయడం వల్లా చుండ్రు ఇబ్బంది పెడుతుంది. జుట్టూ నిర్జీవంగా మారుతుంది. అలాకాకుండా జుట్టుని పూర్తిగా ఆరనిచ్చాక జడ వేయడం, రోజు విడిచి రోజు తప్పనిసరిగా తలస్నానం చేయడం అలవాటు చేయాలి. ఇలా చేస్తే చుండ్రు దరిచేరదు.

**పేలు లేకుండా...** తలస్నానం చేయడానికి ముందు కప్పు కొబ్బరినూనెలో రెండు చుక్కల వేపనూనె కలిపి తలకు రాసి మర్దన చేయండి. అరగంటయ్యాక గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఇలా వారినికోసారి చేస్తుంటే సమస్య దూరమవుతుంది. లేదంటే ఆముదం కొబ్బరినూనె మిశ్రమాన్నీ పట్టించొచ్చు. వేప, ఆముదంలో ఉండే రసాయనాలు, చేదు.. పేలు పారిపోయేలా చేస్తాయి.

**నిగనిగలాడేలా:** కొబ్బరినూనెలో పచ్చి ఉసిరి ముక్కలు, కాసిన్ని మెంతులు వేసి మరిగించండి. దీన్ని తలస్నానం చేయడానికి ముందు రాసుకోండి. అలానే శీకాయ, కుంకుడు కాయల్ని నీళ్లల్లో ఉడికించి రసం తీయండి. ఈ మిశ్రమాన్ని గాలిచొరని సీసాలో పోసుకుని నేచురల్ షాంపూలా వాడుకోండి. ఇవి బుజ్జాయి జుట్టుని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు నిగనిగలాడేలా చేస్తాయి. ◻

# పిల్లలకు బోర్డ్‌గేమ్‌లో పౌరాణిక కథలు!



**రామాయణ, మహాభారతాలు పౌరాణిక గాథలే కావచ్చు. కానీ, వాటినుంచి నేర్చుకోవాల్సిన జీవన నైపుణ్యాలు ఎన్నో ఉన్నాయి. అందుకే, వాటిని పసిప్రాయంలోనే పిల్లలకు పరిచయం చేయాలనుకున్నారు పిల్లల వైద్య నిపుణురాలు, చైల్డ్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్.. డాక్టర్ అమూల్య మైసూరు. కానీ, కథలుగా చెబుతామంటే ఈ కాలం పిల్లల వినరు కదా! అందుకే వాటిని బోర్డ్‌గేమ్‌ల రూపంలో తీసుకొచ్చారీమె. ఆ ప్రయాణాన్ని తెలుసుకుందాం..**

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. దాంతో పిల్లలకు అనేక విషయాలు నేర్చుకునే వీలుండేది. కానీ, ఇప్పటి పిల్లలకు ఆ అవకాశం తక్కువ. దీంతో డిజిటల్ స్క్రీన్లకు అలవాటు పడిపోయి అనేక జీవన నైపుణ్యాలు నేర్చుకోవడంలో వెనకబడుతుతన్నారు. అందుకే మన సంప్రదాయం, సంస్కృతుల్లోని విలువలను ఆటల ద్వారా వారికి నేర్పించాలనుకున్నా. నేను పుట్టి, పెరిగింది హైదరాబాద్‌లోనే. ఇంట్లో వాళ్లంతా వైద్యులే కావడంతో నేనూ వైద్యవృత్తినే ఎంచుకున్నా. 15 ఏళ్లుగా చైల్డ్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్నా. మాంటిస్సోరి టీచర్ శిక్షణ కూడా పొందా. నా భర్త ఇంజినీర్. మాకు ఇద్దరు పిల్లలు. కొవిడ్ సమయంలో, ఆ తరవాత కూడా పిల్లలు బాగా మొబైళ్లకు అలవాటు పడ్డారు. దాన్ని తగ్గించేందుకు ఏదైనా చేయాలనుకున్నా. అప్పుడు వచ్చిన ఆలోచనే' అవిన్యా గేమ్స్. అందులో భాగంగా ఏడాదిక్రితం 'రైడ్ విత్ రామా' పేరుతో బోర్డుగేమ్‌ని తీసుకొచ్చి. ఈ ఆట స్నేక్ అండ్ ల్యాడర్‌లానే ఉంటుంది. వాల్మీకీ రామాయణం ఆధారంగా.. రాముడు గురువు దగ్గర ఉన్నప్పటి నుంచీ లంక నుంచి సీతను తిరిగి తెచ్చుకునే వరకూ జరిగిన ప్రధాన ఘట్టాలన్నీ ఇలస్ట్రేషన్ రూపంలో పొందుపరిచా. పాచిక వేశాక, అక్కడ ఉన్న సంఘటనను బట్టి ముందుకు వెళ్లాలా? వెనక్కు రావాలా? అనే సూచనలు ఉంటాయి. ఆ కథను తెలిపే కార్డ్‌లూ ఉంటాయి. దాన్నిబట్టి మనం ఏం నేర్చుకోవచ్చో కూడా వాటిలో రాసి ఉంటుంది.

**అవార్డులు వచ్చాయి....** ఇటీవలే 'ప్లే విత్ కృష్ణ' బోర్డు గేమ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చా. ఇదో సాహస క్రీడ. కన్నయ్య బాల్యంలో చేసిన సాహసాలకు సంబంధించిన బొమ్మలు ఇందులో పొందుపరిచి ఉంటాయి. ఈ బోర్డులో రెండు మోడ్‌లు ఉంటాయి. ఎక్కువ కాయిన్లు సేకరించి గెలుపొందడం ఒకటి. కాయిన్లతో సంబంధం లేకుండా గమ్యాన్ని చేరుకోవడం మరొకటి. ఏ సంఘటన మీద పడితే ఎన్ని కాయిన్లు సేకరించాలి? వేరే వాళ్లకు ఎన్ని ఇవ్వాలి? అనే సూచనలు అందులో ఉంటాయి. మధ్యలో యాంగర్, కామ్‌డౌన్, ట్రూ, గ్రాటిట్యూడ్.. లాంటి జోన్లమా ఏర్పాటుచేశాం. ఈ పేర్లకు తగినట్లే యాక్టివిటీస్ ఉంటాయి. ఉదాహరణకు కామ్‌డౌన్ జోన్‌లో అడుగుపెట్టినప్పుడు, పాచిక వేస్తాం. 1 పడితే.. ఐదుసార్లు దీర్ఘశ్వాస తీసుకోవాలి, 2 పడితే.. అంకెలను వెనక క్రమంలో చదవాలి, 3 పడితే.. ధ్యానం చేయాలి. . ఇలా మిగతా జోన్లకీ సంబంధిత యాక్టివిటీలు ఉంటాయి. ఈ ఆటల వల్ల పిల్లల్లో కమ్యూనికేషన్, బృందంతో కలిసి పనిచేయడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతాయి. నియమ నిబంధనలు పాటించడం, గెలుపోటముల్లో స్థితప్రజ్ఞతతో ఉండడం నేర్చుకుంటారు. పాచిక వేసే అవకాశం వచ్చే దాకా వేచి ఉండే సమానం, ఓర్పు.. లాంటి కృష్ణునిలోని సుగుణాలన్నీ పిల్లలకు అలవడతాయి. హైపరాక్టివ్, ఏడిహెచ్‌డి.. లాంటి సమస్యలు ఉన్న పిల్లల్లో ఈ నైపుణ్యాలను నేర్పించడం అవసరం. దానివల్ల వారిలో కుదురుగా కూర్చోవడం, ఏకాగ్రత వంటివి పెరుగుతాయి. ప్రస్తుతంఒ స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ, ఇస్కాన్ దేవాలయంలో స్టోర్లను ఏర్పాటుచేశాం. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ ఫాట్‌ఫామ్‌ల్లోనూ అందుబాటులో ఉంచాం. యూఎస్ఎ, సింగపూర్, యూకెల్లోనూ అమ్ముతున్నాం. భవిష్యత్తులో హనుమంతుడు, గణేశుని మీదా బోర్డుగేములు తీసుకురావాలనుకుంటున్నా. పుస్తకాలు, పజిల్స్ రూపంలోనూ తేవాలనే ప్రణాళిక ఉంది. ఇక, కొవిడ్ సమయంలో.. కచ్చితమైన సమాచారం అందరికీ అందాలనే ఉద్దేశంతో పేరెంటింగ్ విత్ డాక్టర్ అమూల్య పేరుతో ఇన్‌ఫ్లూయెన్సర్‌గానూ మారా. అందుకుగానూ గతేడాది ఇన్‌స్పైర్ బియాండ్ మదర్‌హుడ్ అనే కమ్యూనిటీ నుంచి బెస్ట్ ఎడ్యుకేషనలిస్ట్ అవార్డు అందుకున్నా. ◻




# గాలిని శుద్ధి చేసే మొక్కలివి..



సీజన్ మారేటప్పటికల్లా అనారోగ్యాలు చుట్టుముడుతున్నాయి. ఎక్కువ సమయం ఇంటికే పరిమితం కావడం వల్ల వ్యాధినిరోధక శక్తీ తగ్గుతోంది. అలాకాకుండా ఇంట్లోని వాతావరణమూ ఆరోగ్యకరంగా మారాలంటే.. గది లోపల ఈ మొక్కల్ని పెంచమని సూచిస్తున్నారు నిపుణులు. స్వచ్ఛమైన గాలి కోసం ఎక్కడెక్కడికో వెళ్లక్కర్లేదు. మనం ఉన్న చోటే పచ్చని మొక్కను పెంచితే అదే మనకు ప్రాణ వాయువును ఇస్తుంది. అలా గాలిని శుభ్రం చేయడంలో స్పైడర్ ప్లాంట్ ముందుంటుంది. దీన్ని హాలులో ఓ మూలన పెడితే అందంగా కనిపించడమే కాదు.. తగినంత ఆక్సిజన్‌నీ ఇస్తుంది.

- రబ్బర్ ప్లాంట్ కూడా తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఆహ్లాదపరుస్తుంది. గాల్లోని టాక్సిన్లనూ శుద్ధి చేస్తుంది.
- ఇంటి అలంకరణ ఆకర్షణీయంగా కనిపించేలా చేయడంలనట వెదురుకి మించింది లేదు. మీకున్న స్థలాన్ని బట్టి చిన్న కుండీ నుంచి పెద్ద తొట్టె వరకూ ఎందులోనైనా వెదురుని పెంచేయొచ్చు. దీన్ని ముందుగదిలో ఉంచితే చూడ్డానికీ బాగుంటుంది.
- పీస్‌లిల్లీ గాలిని శుభ్రం చేయడమే కాదు.. రాత్రిపూట ఆక్సిజన్‌నూ ఎక్కువగా విడుదల చేస్తుందట. అందుకే, దీన్ని హాల్లోనో, పడకగదికి దగ్గరగానో పెడితే సరి. హాయిగా నిద్రపడుతుంది.

**స్నేక్ ప్లాంట్..** సన్నగా, పొడవాటి చారల ఆకులతో కనిపిస్తుంది. ఇది గాల్లోని సూక్ష్మజీవులను నాశనం చేస్తుంది., ఇంటిలోపల వాతావరణాన్ని స్వచ్ఛంగా ఉంచుతుంది. పైగా నీళ్ల పోయాల్సిన అవసరమూ ఎక్కువగా ఉండదు. ఇంకేం ఎంచక్కా పెంచుకోవచ్చు. ◻

# ఇవి సైనస్‌ను తగ్గిస్తాయి..



సైనస్ మహా ఇబ్బందికరమైంది. తరచూ జలుబు, తలనొప్పితో అవస్థపెడుతుంది. చల్లదనం సోకినా, సరిపడని పదార్థాలు తిన్నా క్షణాల్లో శ్వాస ఇబ్బంది, ముక్కు దిబ్బళ్లు వచ్చే స్తాయి. ఈ చలి కాలం దాన్నుంచి బయటపడాలంటే ఇలా చేసి చూడండి.

**వేడివేడిగా...** సైనస్‌తో బాధపడే వారు ఫ్రిజ్‌లోవి తినొద్దు, తాగొద్దు. అన్నం, ఫలహారాలూ ఏవైనా వేడిగా తీసుకోవాలి. సూప్, పాలు, టీ.. ఇలా ఏదైనా వెచ్చగా తాగుతుంటే.. శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నుంచి ఉపశమనం కలుగుతుంది. శొంఠి, ధనియాలతో కషాయం చేసి తాగితే ఇంకా మంచిది.

**ఇట్రస్ ఫ్రూట్స్..** ఆయా కాలాల్లో దొరికే పండ్లు తింటుండాలి. ముఖ్యంగా విటమిన్ సి ఎక్కువగా ఉన్న నారింజ, నిమ్మ, ద్రాక్ష, కివి లాంటివి రోగనిరోధకశక్తిని పెంచుతాయి. ఈ ఆమ్లఫలాల్లో యాంటీ ఇన్‌ఫమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉన్నందున జలుబు నుంచి ఉపశమనం కలిగిస్తాయి. తేనె రోజూ ఉదయాన్నే గ్లాసుడు గోరువెచ్చటి నీళ్లలో చెంచా తేనె, పావు చెంచా నిమ్మరసం వేసుకుని తాగుతుంటే సైనస్ బాద నుంచి బయటపడొచ్చు. నీళ్లు ఎంత ఎక్కువ నీళ్లు తాగితే శరీరంలో ఉన్న కల్మషాలు అంత తగ్గిపోతాయి. రోజుకు 2 లీటర్ల చొప్పున నీళ్లు తాగుతుంటే సైనస్ తగ్గే అవకాశం ఉంది.

**అల్లం, వెల్లుల్లి....** వీటిలోని యాంటీ ఫంగల్, యాంటీబ్యాక్టీరియల్ గుణాలు నొప్పి, వాపు, అలర్జీలను తగ్గిస్తాయి. కనుక అల్లం, వెల్లుల్లి ఏదో రూపంలో తింటుంటే సైనస్ నుంచి ఉపశమనం కలుగుతుంది. ◻

# వయసుతో పాటు అందమూ పెరుగుతుంది



సాధారణంగా ఎదుటివారి మొహం చూసి వాళ్ల వయసును అంచనా వేయచ్చు. అయితే అన్ని సందర్భాల్లోనూ ఇది సాధ్యం కాకపోవచ్చు. కొంత మంది వయసు పెరిగినా సరే.. నవ యవ్వనంగా కనిపిస్తుంటారు. తీరా వాళ్ల అసలు వయసేంటో తెలుసుకొని ఆశ్చర్యపోవడం మన వంతవుతుంది. చైనా బ్యూటీస్ ఇదే కోవకు చెందుతారు. వయసుతో పాటు అందమూ పెంచుకుంటూ పోతున్నా ఈ ముద్దుగుమ్మల సౌందర్య వెనుక.. ప్రాచీన కాలం నాటి సౌందర్య పద్ధతులున్నాయట! మరి, అవేంటో మనమూ తెలుసుకుందాం రండి.,.

**ముత్యపు పొడితో మెరుపు ...** ముత్యాల్ని మనం జ్యూయలరీలో భాగంగానే చూస్తాం.. కానీ చైనా మహిళలు వీటిని సౌందర్య పోషణలో భాగం చేసుకుంటారట! చర్మాన్ని మెరిపించే గుణాలు వీటిలో ఉండడమే ఇందుకు కారణం. ముత్యాల్ని మెత్తగా పొడి చేసుకుని.. ఆ పొడిని ఫేస్‌ప్యాక్స్‌లో ఉపయోగించడం, ఫేషియర్స్‌లో భాగం చేసుకోవడం.. వంటివి చేస్తుంటారట! ఇక ఈ పొడితో ఉండే అమైనో ఆమ్లాలు, ఖనిజాలు కొలాజెన్ ఉత్పత్తిని ప్రేరేపించి.. చర్మ కాంతిని పెంచడంలో సహకరిస్తాయి. అంతేకాదు.. చర్మానికి సాగే గుణాన్ని అందించి.. ముడతలు, గీతలు పెంచడంలో సహకరిస్తాయి. అంతేకాదు.. చర్మానికి సాగే గుణాన్ని అందించి.. ముడతలు, గీతలు ఏర్పడకుండా చేసే గుణాలూ ఈ పొడిలో పుష్కలంగా లభిస్తాయంటున్నారు నిపుణులు. అయితే మన దగ్గర కూడా కొంతమంది ముత్యపు పొడిని ఫేషియల్స్‌లో భాగంగా వాడడం చూస్తుంటాం. కానీ చైనా యువతుల మాదిరిగా ఇతర బ్యూటీ ట్రీట్‌మెంట్లలోనూ దీన్ని వాడడం వల్ల సమన్వంగా మెరిసిపోవచ్చని సౌందర్య నిపుణులు సలహా ఇస్తున్నారు.



**అందానికి రైస్ వాటర్...** బియ్యం కడిగిన నీటిని మనలో చాలామంది బయటపడేస్తుంటారు. కొంతమంది మాత్రం తమ సౌందర్య పోషణలో భాగం చేసుకుంటుంటారు. కానీ చైనా మహిళలు మాత్రం వీటిని సౌందర్య పోషణలో భాగంగా వాడుతుంటారట! యుక్త వయసు నుంచే వారికి ఇదో అలవాటుగా మారిపోతుందని అక్కడి సౌందర్య నిపుణులు చెబుతున్నారు. వీటితో రోజూ ముఖాన్ని శుభ్రం చేసుకోవడం, టోనర్‌గా ఉపయోగించడం.. వంటివి చేస్తుంటారట! ఈ నీళ్ల చర్మంలో పిహెచ్ స్థాయుల్ని బ్యాలన్స్ చేసి.. చర్మ రంధ్రాల్ని బిగుతుగా మార్చుతాయి. అలాగే చర్మానికి మెరుపునూ అందిస్తాయి. తద్వారా నవయవ్వనంగా కనిపించవచ్చు.



**గుహ షా.. జేడ్ రోలర్ ! ..** ఈ రోజుల్లో చాలామంది తమ అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవడానికి కొన్ని రకాల టూల్స్‌ని ఉపయోగిస్తున్నారు. గుహషా, జేడ్ రోలర్.. అందులో కొన్ని! అయితే నిజానికి ఇవి చైనీయులు రూపొందించినవే! వాళ్ల ప్రాచీన కాలం నుంచే వీటిని తమ సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగిస్తున్నారని అక్కడి నిపుణులు చెబుతున్నారు. జేడ్/క్వార్ట్జ్.. వంటి సహజసిద్ధమైన స్టోన్స్‌తో తయారయ్యే ఈ టూల్స్‌తో చార్మనికి మర్దన చేసుకోవడం వల్ల.. చర్మానికి రక్తప్రసరణ మెరుగుపడు తుంది. తద్వారా ముఖంపై మొటిమలు, మచ్చలు తొలగిపోవడమే కాదు.. ఉబ్బిన చర్మానికి సాంత్వన కూడా లభిస్తుంది. ఇక ఈ టూల్స్‌నీ ముఖంపై ఆయా భాగాల్లో మసాజ్ చేసుకునేలా విభిన్న ఆకృతుల్లో సౌకర్యవంతంగా రూపొందిస్తాయి.



# ఈ గరిటెలు తేలుతాయి..



ఫ్లోటింగ్ కట్లరీ ఆదేనండీ నీటలో తేలియాడే వంట సామాను గురించి తెలుసా? అయితే చదవండి. వంట చేయడం, తినడం వరకూ బాగానే ఉంటుంది. ఆ తర్వాత ఉంటుంది అసలు పని. పాత్రలన్నీ సింకులో వేస్తాం. ఇక వాటిల్లో వ్యర్థాలు సింకు రంధ్రానికి అడ్డంపడి.. నీళ్లు నిల్వ ఉండిపోతాయి. వాటిల్లో మనం ముందుగా వేసిన చెంచాలు అడుగున ఉండిపోతాయి. ఆ ఎంగిళ్లలో చేతులుపెట్టి తీయాలంటే ఇబ్బందిగా ఉంటుంది. ఈ ఫ్లోటింగ్ కట్లరీతో ఆ బాధ ఉండదట. ఎందుకంటే ఈ చెంచాలు, గరిటెలు నీటిలో తేలతాయి. కాబట్టి. అంతేకాదు పెద్ద పాత్రల్లో సూపులు చేస్తున్నప్పుడు గరిటెలు అందులో పడిపోతుంటాయి. వీటతో ఆ సమస్య ఉండదు. మీరు వదిలేసినా అవి పైకే తేలుతాయి. ◻

# అమ్మతోనే బజ్జోవాలని..



చంటి గాడు నిద్రపోవాలంటే పక్కన అమ్మ ఉండాలి. లేదంటే గోల చేస్తాడు. ఇక బుజ్జి అయితే అమ్మతోనే బజ్జుంటా అంటూ నానా అల్లరి చేస్తుంది. ఇలా తల్లితో కలిసి నిద్రపోయే చిన్నారుల్లో మానసికాభివృద్ధి ఎలా జరుగుతుందనే దానిపై ఇటీవల ఓ సర్వే జరిగింది. లండన్ మిలీనియం కోహోర్ట్ ఆధ్వర్యంలో 9 నెలల నుంచి 11 ఏళ్ల వయసు ఉన్న దాదాపు 17వేల మంది పిల్లలపై అధ్యయనం చేపట్టారు. తల్లి మానసిక స్థితి, తల్లిదండ్రుల ఆర్థికస్థితి, నమ్మకాలు, తల్లిపాలు, శిశువు రాత్రిపూట మేల్కొనే ఫ్రీక్వెన్సీ వంటి విషయాలనిననంటినీ అనుసంధానించి మరీ పరిశీలించారట. దగ్గర పడుకోబెట్టడం వల్ల అధిక ప్రయోజనాలతోపాటు ఏడెనిమిదేళ్లు దాటినా కొన సాగిస్తే కొన్ని నష్టాలూ ఉన్నట్లు తేలిందట.

**ప్రయోజనాలెన్నో...** పసిపిల్లలైతే మెలకువ వచ్చినప్పుడు, ఆకలి వేసినప్పుడు తల్లిపాలు వెంటనే ఇవ్వొచ్చు. ఇలా రెండుమూడేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించే అవకాశం ఉంటుంది. వీరిలో వ్యాధినిరోధక శక్తీ మెరుగ్గా ఉంటుంది. అలాగే తల్లీబిడ్డ మధ్య భద్రతాభావంతోపాటు వారి మధ్య అనుబంధం కూడా పెరుగుతుంది. సాన్నిహిత్యంతోపాటు అమ్మ తోడుందనే భరోసా పిల్లల్లో కనిపిస్తుంది. ఇంకా ఇలా నిద్రపోవడం వల్ల భరోసా కలిగించే ఆక్సిటోసిన్ హార్మోన్ విడుదలనుర ఇది ప్రోత్సహిస్తుంది. దీంతో తల్లిదండ్రులు, పిల్లల మధ్య బంధం బలోపేతం చేయడమే కాకుండా భావోద్వేగ నియంత్రణ వంటి నైపుణ్యాలనూ పెంచుతోందట. అలాగే పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సామాజికపరమైన నైపుణ్యాలు వంటివీ అభివృద్ధి చెందుతాయట. ఇక నష్టాలకొస్తే ఏడెనిమిదేళ్లకూ సహనిద్ర అలవాటు దూరం చేయకపోతే, పెద్దయ్యాక స్వతంత్రంగా నిద్రపోవడాన్ని పిల్లలు సవాల్‌గా ఫీల్ అవుతారు. అలాకాకుండా ఉండాలంటే ఆరేడేళ్ల వచ్చేసరికి విడిగా నిద్రపుచ్చడం మంచిది. ◻

# గమ్యానికి గమకం



ఇహపరాలకు సంబంధించిన విషయాలను ప్రస్తావించింది సుపర్ణసూక్తం. సుపర్ణం అంటే రెండు రెక్కలున్న ప్రాణి. కొమ్మపైనున్న రెండు పక్షుల్లో ఒకటి రావిపళ్లు తింటోంది. రెండోది చూస్తోంది. ఒకటి కర్మఫలం అనుభవించే జీవాత్మ. రెండోది కర్మకు తగ్గ ఫలాన్ని నిర్ణయించే పరమాత్మ. సుపర్ణ శబ్దం సూర్యుడికి, గరుత్మంతుడికి, జీవాత్మకు సమానం. కర్మసాక్షి అయిన సూర్యుడికి పగలూ రాత్రి, గరుత్మంతుడికి శక్తి, భక్తి.. జీవుడికి ప్రాణం, జ్ఞానం రెక్కలతో సమానం. మనిషిలో సూర్యుడి ద్వారా ప్రాణశక్తి, గరుడుకి ద్వారా సూక్ష్మబుద్ధి ప్రవేశించి జీవాత్మను జీవుడిగా మార్చాయి. అతడిలోని చైతన్యం కర్మలకు పురిగొలిపి కర్మఫలాలను తినిపిస్తుంది. అందుకే అతడు రాగ ద్వేషాలకూ, కష్ట సుఖాలకూ ఆహారమౌతాడు. మనిషి భోక్తాసుపర్ణుడు. స్వార్థం రెక్క విప్పితేన సుడిగుండం, త్యాగం రెక్క విప్పితే మోక్షగుండం.

సూర్యుడు ఆత్మకారకుడు. పగలంతా లోకాలను వెలిగించి, రాత్రి పడమటి సముద్రంలో తల దాచుకుంటాడు. రెక్కలార్చి గగన విహారం చేసే ఎర్రని పక్షి, నీటిని పీల్చుకుని, వర్షం కురిపిస్తుంది, తృప్తినిస్తుంది. జీవరాశిని రక్షిస్తుంది అని రుగ్వేదం సూర్యుణ్ణి వర్ణిస్తుంది. గరుత్మంతుడు తల్లి దాస్యం తప్పించడానికి స్వర్గాన్ని జయించి అమృతం తెచ్చాడు. పని పూర్తయిన వెంటనే తిరిగెళ్లి అమృతకలశాన్ని ఇంద్రుడికే సమర్పించాడు. ఇహపరాల నడుమ జీవనం సాగిస్తూ కష్టసుఖాలు చవిచూస్తూ వైరాగనయంతో జీవన్ముక్తిని పొందడమే జీవిత పరమార్థం, నిష్కామకర్మం మార్గమే గమ్యానికి గమనకం. ◻

# చాయ్ కోసం మసాలా ..



అన్నం తినడంలో ఆలస్యాలూ ఉండొచ్చు కానీ. చాయ్ విషయంలో అలాంటివే ఉండవు. పొద్దున్నే వేడివేడిగా కాస్త టీ తాగితే నిద్రమత్తు వదిలిపోయి చురుగ్గా ఉంటుంది. ఇక అక్కణ్ణించి రాత్రి లోగా ఎన్నిసార్లు తాగితే అంత హుషారు. మనకు ఇంతగా ఇష్టమైన చాయ్ మరింత ప్రత్యేకంగా ఉంటే ఇంకెంత బాగుంటుందో కదూ ! అందుకోసం 'చాయ్ మసాలా పొడి' ఉంటే చాలు.

**ఎలా చేయాలంటారా..** కడాయిలో 50 గ్రాముల యాలకులు, 30 గ్రాముల మిరియాలు, 25 గ్రాముల లవంగాలు, రెండు అంగుళాల దాల్చినచెక్క, ఒక టేబుల్‌స్పూన్ సోంపులను తక్కువ సెగ మీద.. మంచి వాసన వచ్చేదాకా వేయించి, పళ్లెంలోకి తీయాలి. తర్వాత 40 గ్రాముల శొంఠిని కూడా అలాగే ఘుమాయించేదాకా వేగనిచ్చి, పళ్లెంలో వేయాలి. ఈసారి తులసి విత్తనాలు కంకులు 8, సంగం జాజికాయను వేయించాలి. అన్నీ చల్లారాక.. మెత్తగా గ్రైండ్ చేసి సీసాలో భద్రం చేసుకోవాలి. టీ కాచేటప్పుడు.. ఈపొడి కాస్త జోడించారంటే ఇక ఆ అద్భుతమైన రుచీ, పరిమళాల గురించి చెప్పడానికి మాటలు సరిపోవు.. ఆస్వాదించి ఆనందించాల్సిందే.

# కార్మిక సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

మదనపల్లి మే 14 ప్రభాతవార్త.

కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్య మిద్దామంటూ వ్యవసాయ రాష్ట్ర కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కృష్ణప్ప, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు బుధవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన సదస్సులు వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై కార్మిక, ఉద్యోగులు, శ్రమజీవులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేద్దాం అన్నారు. కార్మిక, ప్రజా, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20వ తేదీన భారత దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు, శ్రమజీవులు, గ్రామీణ ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను బలహీన పర్చడం, అమ్మడం మానుకోవాలని డిమాండ్ చేశారు. నూటికి 90 శాతం స్వయం ఉపాధి పొందుతున్న ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ పై పెద్ద ఎత్తున ఆర్థిక దాడికి పాల్పడుతుందని, అన్ని రకాల ఫీజులు, పెనాల్టీలు, ట్యాక్సు, టోల్ చార్జీలు పెంచి నడ్డి విరుస్తుందన్నారు. మరోవైపు అగ్రి గ్రేటర్స్ పేరుతో స్వదేశీ, విదేశీ బహుళజాతి కంపెనీలకు అనుమతి, వాహన ఫిట్నెస్, రెన్యువల్, రిజిస్ట్రేషన్, లైసెన్స్ సేవలను సైతం ప్రైవేటు సంస్థలకు ఇచ్చిందన్నారు. ఈ చర్యలతో రవాణా రంగం తీవ్రంగా దెబ్బతింటుందని అన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 35వేలు అమలు చేయాలని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మస్తాన్, ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముబారక్, అద్యక్షుడు రెడ్డప్ప, మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు దేవా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మస్తాన్, కరీముల్లా, మున్సిపల్ వర్కర్స్ వంశీ, శంకర్ ప్రసాద్, కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.



# సీబీఎస్సీ ఫలితాలలో విశ్వం విద్యార్థుల ప్రభంజనం

కురబలకోట మే 14 ప్రభాతవార్త

కురబలకోట మండలం అంగళ్లకు సమీపంలో ఉన్న విశ్వం సీబీఎస్సీ స్కూల్, నిన్న విడుదలైన సీబీఎస్ఈ ఫలితాలలో మెరిసిన విశ్వం స్కూల్ విద్యార్థులు మరియు కొనసాగిన విజయపరంపర. ఈ సంవత్సరం విశ్వం స్కూల్ సీబీఎస్సీ తరఫున పదవ తరగతి మూడవ బ్యాచ్ విద్యార్థులు మరియు 12వ తరగతి మొదటి బ్యాచ్ విద్యార్థులు, మార్చి లో జరిగిన పరీక్షలలో 100 ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతి ఫలితాలలో లాస్య రెడ్డి 480/500 స్కూల్ టాపర్ గా నిలిచి మరియు తెలుగు సబ్జెక్టులో నూటికి నూరు మార్కులు సాధించి, తన ప్రతిభను చూపింది. 12వ తరగతి ఫలితాల్లో నుహ ముబారక్ 475/500 మార్కులు సాధించి, విశ్వం స్కూల్లో మొదటి ర్యాంకు సాధించి మరియు ఇన్ఫర్మేటిక్ ప్రాక్టీసెస్ సబ్జెక్టులలో నూటికి నూరు మార్కులు సాధించి, తన అసాధారణ ప్రతిభ చూపింది. విశ్వం సీబీఎస్సీ పాఠశాల 10వ తరగతి మరియు12వ తరగతిలలో 100 ఉత్తీర్ణత సాధించి, మదనపల్లి సీబీఎస్సీ స్కూల్స్ అన్నింటిలో నెంబర్ వన్ గా నిలిచింది. పదవ తరగతిలో 100 ఉత్తీర్ణత పరంపరను కొనసాగిస్తూ మరియు 12వ తరగతి మొదటి బ్యాచ్ లో 100 ఉత్తీర్ణత సాధించినందుకు విశ్వం చైర్మన్ శ్రీ ఎం.ప్రభాకర్ రెడ్డి గారు విద్యార్థులను, ప్రిన్సిపల్ డాక్టర్ జె. రోజ్లిన్ ప్రియ మరియు వారి అధ్యాపక బృందాన్ని అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ జె. రోజ్లిన్ ప్రియ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పట్ల మేము గర్విస్తున్నాము మరియు వారి కృషి పట్టుదల ఫలించాయి. ఈ ఫలితాలు ఉపాధ్యాయుల అంకితభావానికి మరియు నాణ్యమైన విద్య బోధిస్తున్నాము అని చెప్పుటకు నిదర్శనము అని తెలియజేశారు. ఈ అత్యుత్తమ ఫలితాలలో విశ్వం సీబీఎస్సీ స్కూల్ మదనపల్లి టౌన్ లో అగ్రగామిగా నిలిచింది. ఈ ఫలితాలలో మెరుగైన ప్రతిభ చూపి, ఈ అసాధారణ విజయాన్ని అందించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులకు అతి ఉత్తమమైన విద్యను బోధించి, వారి నైపుణ్యాలను వెలికి తీసి, వారిని క్రమశిక్షణతో మంచి ప్రయోజకులు చేయడంలో విశ్వం సీబీఎస్సీ స్కూల్ ముందు ఉంటుందని తెలియజేశారు.



## కారులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధం

ముద్దనూరు, మే 14, ప్రభాతవార్త:



మండల పరిధిలోని జమ్మలమడుగు ఘాట్ రోడ్డు సమీపంలో బుధవారం తెల్లవారుజామున కారు ఏసీ నుంచి పొగలు మంటలు చెలరేగడంతో కారు పూర్తిగా దగ్ధమైన ఘటన చోటుచేసుకుంది. ఏసీ నుంచి పొగలు రావడంతో అప్రమత్తమైన డ్రైవర్ పక్కకు నిలుపుకొని దిగి పరిశీలిస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు, బాధితుడు తెలిపారు. హుటాహుటిన జమ్మలమడుగు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేశారు. బాధితుడు అహ్మద్ భాషా వివరాల మేరకు కొండాపురం నుంచి తన సొంత పనుల నిమిత్తం నంద్యాలకు వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోగా కారు పూర్తిగా దగ్ధమైనట్లు వివరించారు.

## నాటు సారా వద్దు కుటుంబమే ముద్దు

మదనపల్లిక్రైమ్, మే 14 ప్రభాతవార్త.




ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు మదనపల్లిలో నాటు సారాకు వ్యతిరేకంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు మదనపల్లి ఎక్సైజ్ సీఐ భీమలింగ తెలిపారు. బుధవారం మదనపల్లి అనిబిసెంట్ సర్కిల్లో నాటు సారా వద్దు కుటుంబమే ముద్దు అనే నినాదంతో ఈ బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఈ సూచిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. నాటు సారా సేవించడం వల్ల ఆరోగ్యం క్షీణించి, కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. సారా రహిత గ్రామాల ఏర్పాటు లక్ష్యంగా నవోదయం కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లో ఎక్కడైనా నాటు సారా విక్రయిస్తుంటే 14405 హెల్ప్‌లైన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు రహస్యంగా ఉంచబడినని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఏపీ ట్రాన్స్‌కో విజిలెన్స్ పోలీసులు

మదనపల్లిక్రైమ్, మే 14 ప్రభాతవార్త.



మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గాల ప్రజలందరూ విద్యుత్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ ట్రాన్స్‌కో విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ శ్రీ జనార్దన్ నాయుడు, ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రోజువారీ పనుల్లో నిమగ్నమైన రైతులు, మహిళలు, చిన్నపిల్లలు, వాహనదారులు తరచూ విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోతున్నారని, కొందరు శాశ్వత అంగవైకల్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్న పిల్లలను విద్యుత్ పరికరాలు, విద్యుత్ తీగల కు దూరంగా ఉంచాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో ఏపీటీఎస్ విజిలెన్స్ పోలీసులు నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలను ప్రజలు గమనించి, విద్యుత్ భద్రత పట్ల మెరుగైన అవగాహన పొందాలని వారు కోరారు. విద్యుత్ సంబంధిత సమస్యలు లేదా అనుమానాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని కూడా వారు సూచించారు. ప్రజలందరూ సహకరించి విద్యుత్ ప్రమాదాలను నివారించాలని వారు ఆకాంక్షించారు. విద్యుత్ ప్రమాదాలు ఏర్పడినప్పుడు 1912 హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఉపాధి నిధులతో పండ్ల తోటల సాగు

ముద్దనూరు, మే 14, ప్రభాతవార్త;



మండల రైతులు ఉపాధి నిధులతో పండ్ల తోటల సాగు నిర్వహించుకోవచ్చని మండల అభివృద్ధి అధికారి ముకుందా రెడ్డి తెలిపారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో బుధవారం వ్యవసాయ శాఖ, ఉద్యాయన శాఖ, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బందితో 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను సన్న, చిన్న కారు రైతుల పండ్ల తోటలో సాగు లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఈ సమావేశంలో పేర్కొన్నారు. 5 ఎకరాలు లోపు ఉన్న రైతులు ఉపాధి నిధులు, 5 ఎకరాలు పైబడి ఉన్న రైతులకు ఉద్యాన శాఖ నిధులతో ప్రోత్సాహం అందిస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని మండల పండ్ల తోటల సాగు రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ, ఉపాధి సిబ్బంది, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏటీఎంలోని నగదు చోరీకి ప్రయత్నించి విఫలం

ముద్దనూరు, మే 14, ప్రభాతవార్త:



పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలోనీ ఇండియా వన్ ఏటీఎం కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఏటీఎంలోకి ప్రవేశించి ఏటీఎం ధ్వంసం చేయడానికి ప్రయత్నించి విఫలం చెందడంతో అక్కడి నుంచి పారిపోయిన ఘటన చోటు చేసుకుంది. బుధవారం జిల్లా నేర విభాగ క్లూస్ టీం సిఐ రుక్మిణి దేవి, స్థానిక సిఐ దస్తగిరి, ఎస్సై మైనుద్దీన్, ఘటన స్థలాన్ని పరిశీలించి నేర విభాగ స్థలంలో క్లూస్ టీం నేరస్తుల చేతి వేలిముద్రలను సేకరించారు. పోలీసులు సిసి పుట్టేజిని నిశితంగా పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## థర్మల్ పవర్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్‌గా వాసుదేవరావు

యర్రగుంట్ల మే 14 ప్రభాతవార్త



మండల పరిధిలోని డాక్టర్ ఎం వి ఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్‌గా వాసుదేవరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీ జెన్కో యాజమాన్యం చేసిన బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేసిన సీఈ గౌరీపతి ఏపీ జెన్కో విద్యుత్ సౌధ్‌కు బదిలీ అయ్యారు. సీలేరులో సిగా పనిచేస్తున్న వాసుదేవరావు ఆర్టిపిపి చీఫ్ ఇంజనీర్‌గా బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఆర్టీపీపీ ఎస్ఈలు సోమశేఖర్ రెడ్డి కృష్ణమోహన్ లతోపాటు ఇతరులు నూతన సీఈ వాసుదేవరావుకు పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికినారు. అనంతరం ఆర్టిపిపిలోని పలువురు యూనియన్ సంఘాల నాయకులు కలిశారు.

## నేటి నుండి మనమిత్ర యాప్ ద్వారా ప్రభుత్వ సేవలు

పెద్దమండెం మే 14 ప్రభాతవార్త

ఏపీ ప్రభుత్వం పౌర సహాయక సేవలను ప్రజలకు సౌకర్యంగా అందుబాటులో ఉండాలని ఆఫీసులకు వెళ్లకుండా ఇంటినుండే మొబైల్ యాప్ మనమిత్ర ద్వారా నేటి నుండి వాట్సాప్ గార్డెన్స్ లో అందుబాటులోకి తెచ్చింది ఈ యాప్న మండలం ధోని ప్రజా పరిషత్ కార్యక్రమంలో ఏర్పాటు చేయడపైనది దీన్ని డౌన్లోడ్ చేసుకొని ప్రతి ఒక్కరూ ఇంటి నుండి పౌర సేవలను వినియోగించుకోవాలని ఎంపీడీవో శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు ఇందులో విద్య పరిశ్రమలో సివిల్ సప్లై పంచాయతీరాజ్ టీటీడీ దేవాలయ శాఖ మైనింగ్ ఆర్టీసీ పురపాలక రెవెన్యూ ఆరోగ్యం పోలీస్ క్రీడా శిశు సంక్షేమం ఆధార్ వాయిస్ కార్డులో ప్రతి ఒక్కటి ఈ యాప్ ద్వారా అన్ని రకాల సర్టిఫికెట్లను పొందవచ్చని తెలిపారు ప్రతి ఒక్కరూ ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని పౌర సేవలను ప్రభుత్వం అందిస్తున్న ప్రజలకు అందుబాటులో ఉండాలని లక్ష్యంతో మీ సేవలను ప్రజాసంక్షేమం కోసం ఉపయోగించుకోవాలని కోరారు.

## తంబళ్లపల్లె 12 టిడిపి అధ్యక్షులు మహేష్, శివకృష్ణ.

తంబళ్లపల్లె మే 14 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె, పరసతోపు పంచాయతీల టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా మహేష్, శివకృష్ణలు ఏకగ్రీవం అయినట్లు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి తెలిపారు. బుధవారం టిడిపి గ్రామ కమిటీ ఎన్నికలలో భాగంగా తంబళ్లపల్లెకు ఉపాధ్యక్షుడుగా లోకేష్ రెడ్డి, కార్యదర్శిగా రామాంజులు, పరసుతోపు పంచాయతీ ఉపాధ్యక్షుడిగా సామిరెడ్డి, కార్యదర్శిగా శ్రీనివాసులు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు పార్టీ పదవులు రావడానికి సహకరించిన తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి మరియు టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ మా పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం పార్టీ బలోపేతం చేసి తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నాయకులు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. ఈ గ్రామ కమిటీ ఎన్నికలలో క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, సిద్ధమ్మ, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, ఉత్తమ రెడ్డి, సోమశేఖర్, సుధాకర్ రెడ్డి, రామలింగారెడ్డి, మ్యూజికల్ శివ, బోయపల్లి శివ, ఆదిరెడ్డి, మాదారపు చంద్రశేఖర్, కాలా నారాయణ, వీరభద్ర, మధు, శివరాం, జగదీష్, ధన శేఖర్, సుబ్రహ్మణ్యం, పీర్ల మాబు, దళిత నాయకుడు రెడ్డప్ప, ఐసుల కిట్ట, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు థింకింగ్ శక్తిపై సదస్సు

కురబలకోట మే 14 ప్రభాత వార్త



మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె నందు మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం వారు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కోసం "పాజిటివ్ థింకింగ్ శక్తి" అనే అంశంపై అతిథి ఉపన్యాసాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి మరియు ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యుడు, ప్రముఖ న్యాయవాది మరియు సైకాలజిస్ట్ అయిన అతిక్ అహమ్మద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "పాజిటివ్ థింకింగ్ అనేది మన జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధం అని, ప్రతికూల పరిస్థితులను కూడా సానుకూల దృష్టితో చూడగలిగితే విజయం సులభమవుతుంది అని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలంటే ధైర్యంగా ముందుకు సాగాలని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల డాక్టర్ రూపశ్రీ ఓజ మరియు డాక్టర్ ముత్తు లక్ష్మణం మరియు రిజ్వాన్ పాల్గొన్నారు.

## పరస తోపులో ఊపందుకున్న ఉపాధి పనులు

తంబళ్లపల్లె మే 14 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మండలం పరసుతోపు పంచాయతీలో ఉపాధి హామీ పనులు ఊపందుకున్నాయి. గతవారం ఏపీడి నందకుమార్ రెడ్డి, ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి పనులు వేగవంతం చేయాలని ఆదేశించగా ఏపీవో అంజనప్ప సూచనలతో ఈసీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్ పుష్పకుమారి, ఫీల్డ్ అసిస్టెంట్ లోకేష్ లు గ్రామంలోని కీలకమైన బోడిగుట్ట ఛానల్ పనులు చేపట్టారు. ఒకే రోజు సుమారు 170 మంది ఉపాధి కూలీలు పాల్గొని పనులు చేపట్టడంపై ఉపాధి అధికారులు క్షేత్ర సహాయకుడు లోకేష్ ను ప్రశంసించారు.

## స్మశానానికి దారి లేక గ్రామస్తుల ఇబ్బంది

యర్రగుంట్ల మే 14 ప్రభాతవార్త



యర్రగుంట్ల మండలం మాలపాడు గ్రామంలో స్మశాన రోడ్డుపై సమస్యలు - జనసేన నాయకుల ఫిర్యాదు జమ్మలమడుగు నియోజకవర్గంలోని యర్రగుంట్ల మండలం మాలపాడు గ్రామంలో స్మశానానికి వెళ్లే మార్గం ముళ్ళ చెట్లతో నిండిపోయి, అత్యంత దారుణ పరిస్థితిలో ఉంది. దీంతో గ్రామంలో మరణాలు సంభవించినప్పుడు శవాలను స్మశానానికి తరలించడం గ్రామస్థులకు సవాలుగా మారింది. అంతేకాకుండా, గ్రామంలో వ్యక్తిగత వాడుక చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ, జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ ఆదేశాల మేరకు మాలపాడు గ్రామ జనసేన నాయకుడు ఈ. ఆదినారాయణ ఎర్రగుంట్ల మండల విస్తరణ అధికారి రంతులయ్యను కలిసి ఫిర్యాదు చేశారు. సమస్యలపై ప్రత్యక్షంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# నీతిమార్గం ఖ్యాతికి మూలం

ప్రొద్దుటూరు మే 14 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మునిసిపల్ హైస్కూల్ నందు నిర్వహించిన సమ్మర్ క్యాంపులో బుధవారం ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గజ్జల వెంకటేశ్వరరెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డికె చదువుల బాబు విచ్చేసి విద్యార్థుల తో మాట్లాడుతూ చెట్లు నదులు, గోవులు ఇతరులకు మేలు చేస్తున్నాయని అదేమార్గంలో మనం అందరికి మేలు చేయాలని, మనం విద్యనేర్చి విద్యావంతులు కావాలని విద్యావంతుడే రాజుకన్న మిన్నయని అపకారికైనా ఉపకారం చేయాలని ఇదే మన సాంప్రదాయమన్నారు. విద్యార్థులకు నీతికథలు, నీతి పద్యాలు తెలియజేశారు. అనంతరం జిరాఫి చెస్ కోచ్ నాగార్జున, అరవిందలు విద్యార్థులకు జరాఫిచెస్, ఖోఖో కబడ్డి, షటిల్ ఆటలలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ ఉపాధ్యాయులు రవిశంకర్ రెడ్డి, సిబ్బంది రెహ్మాన్ ఖాన్, గ్రంధాలయ రికార్డ్ అసిస్టెంట్ ఇబ్రహీం సాబ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట చెరువు చైర్మన్‌కు ఘన సన్మానం

ఒంటిమిట్ట మే 14( ప్రభాతవార్త)



ఒంటిమిట్ట చెరువు చైర్మన్ మరియు మండల బిజెపి మాజీ అధ్యక్షుడు పాటూరు. గంగిరెడ్డిని బుధవారం విజయవాడ రాష్ట్ర బిజెపి కార్యాలయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పురందరేశ్వరి, రాష్ట్ర మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, సంఘటన మంత్రి మధుకర్ జీ, రాష్ట్ర బిజెపి కార్యదర్శి నాగోతు. రమేష్ నాయుడులు ఘనంగా సన్మానించారు. అలాగే ఆంధ్రప్రదేశ్లోని చెరువుల సంఘం అధ్యక్షులుగా బిజెపి నుంచి ఎన్నికైన 55 మందిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఒంటిమిట్ట చెరువు చైర్మన్ పాటూరు. గంగిరెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో గౌరవ సన్మానం అందడంపై సంతోషం వ్యక్తం చేశాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలియజేశాడు. అదేవిధంగా శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా సోమశిల వెనుక నీటిని పైపులైన్ల ద్వారా ఒంటిమిట్ట చెరువులో నిల్వ ఉంచు నిమిత్తం ప్రభుత్వం గుత్తేదారుల ద్వారా చేపట్టిన పనులు నాసిరకంగా చేసినందు వల్ల పైపులు పదేపదే పగిలిపోవడంతో సోమశిల నీరు అందక చెరువు వెలవెల పోతోందని సమావేశంలో తెలపడం జరిగింది. కావున రాష్ట్ర నాయకులు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి గుత్తేదారుల ద్వారా నాణ్యమైన పనులు నిర్వహించి సోమశిల నీటిని ఒంటిమిట్ట చెరువులో పూర్తిస్థాయిలో నిల్వ చేసి ఆంధ్ర భద్రాచల నామాంకితమైన ఏకశిలానగర శ్రీ కోదండ రామస్వామి దర్శనార్థం ఒంటిమిట్టకు వచ్చే రామయ్య భక్తులకు ఆహ్లాదకర వాతావరణ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలంటూ ఆయన మంత్రులకు వినతి పత్రం సమర్పించడం జరిగింది.

## ప్రకృతి, వ్యవసాయంపై, రైతులకు అవగాహన ర్యాలీ

సిద్ధవటం మే14 ప్రభాతవార్త



మండలంలోని, టక్కోలి రైతు సేవ కేంద్రంలో ఖరీఫ్, కార్యచరణ ప్రణాళిక 2025లో భాగంగా గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన కల్పించి అనంతరం ఖాజీపల్లె గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు దండోరా వేయిస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా బుధవారం కూటమినేత జగన్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం రైతుల పక్షాన ఉన్నారని గ్రామస్థాయిలో వ్యవసాయంపై అవగాహన కల్పించడం రైతులపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆదర్శ రైతులు, సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి అనే రైతులకు ఘనంగా సత్కరించడం చాలా సంతోషకరమని కూటమి నేత జగన్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 17న శ్రీ సోప్పాలమ్మ దేవత తిరుణాల

లక్కిరెడ్డిపల్లి : మే 14 ప్రభాత వార్త



మండల పరిధిలోని బి.ఎర్రగుడి గ్రామం కొండావాండ్లపల్లిలో ఈ నెల 17 న శ్రీశ్రీశ్రీ సోప్పాలమ్మా దేవతా దేవస్థానం నందు అంగరంగ వైభవంగా అమ్మవారి 8 వ వార్షికోత్సవం జరుగనున్నట్లు కార్యనిర్వహకులు బండ్రేవు వంశీయులు , గ్రామ ప్రజలు పేర్కొన్నారు. శనివారం ఉదయం 6 గంటలకు అమ్మవారి సుప్రభాత సేవ , మహా గణపతి పూజ , అభిషేకాలు , అర్చనలు జరుగుతాయన్నారు. ఉదయం 10 గంటలకు దేశవాళీ ఎద్దులతో బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు బండ్రేవు వంశస్థులచే , రాత్రి శివసాయి స్టోన్ క్రషర్స్ వారిచే అన్నదాన కార్యక్రమం జరుగనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రాత్రి 8 గంటలకు బద్వేల్ చెన్నంపల్లి పెద్ద రమణయ్య బృందం వారిచే శ్రీ బ్రహ్మం గారి జీవిత చరిత్ర డ్రామా జరుగుతుందని, కావున భక్తాదులు పై కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ, ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఎడ్ల పందెంలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి బండ్రేవు వంశస్థులచే 25116, ద్వితీయ బహుమతి రెడ్డెయ్య, రాజారెడ్డి, శివయ్య, నరసయ్యల చే 20116, తృతీయ బహుమతి సర్పంచ్ కేశవయ్య చే 15116, నాల్గవ బహుమతి ఆదినారాయణ చే 10116, అయిదవ బహుమతి చిన్నయ్య 5116, ఆరవ బహుమతి రామయ్య, కృష్ణయ్య 4116, ఏడవ బహుమతి 3116 రూపాయలు అందచేయనున్నట్లు తెలిపారు. ఎడ్ల పందెంలో పాల్గొనే వారు ముందుగా కమిటీ సభ్యులకు తెలియజేసి పేరు నమోదు చేసుకోవాలన్నారు.

## ఎలకపల్లి ఎగువ బండెమ్మ రథోత్సవం

రామసముద్రం, మే 14, ప్రభాతవార్త



మండలంలోని ఎలకపల్లి గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా ఎగువ బండెమ్మ రథోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎగువ బండెమ్మ అమ్మవారిని పలు రకాల పుష్పాలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తేరులో ఉంచి ఆలయ ప్రాంగణంలో భక్తులు, కార్యనిర్వాహకులు తేరును లాగుతూ డప్పు వాయిద్యాలతో, బాణ సంచాల నడుమ అంగరంగ వైభవంగా అమ్మవారి రథోత్సవమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చరణ్ కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వైసిపి మండల కన్వీనర్ కేశవరెడ్డి, ప్రముఖ విద్యావేత్త రాయలసీమ రవి, దర్శన్ గౌడ్, డాక్టర్ ప్రకాష్, రాధారెడ్డి, జీకే చంద్ర, కృష్ణమూర్తి, బుజ్జి, విజయ్ రాజు, నవీన్, విజయా రెడ్డి, ఎంపీటీసీ రెడ్డప్ప, మినికి నాగరాజ, ఎమ్మార్పీఎస్ రాజేష్, వాసు, వల్లాల దర్శన్, యశ్వంత్, కోలార్ వర్షిత్ రాజుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రముఖ రచయిత కట్టా నరసింహులు వర్ధంతి

మైదుకూరు, మే 14, ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కీర్తిశేషులు విద్వాన్ ,ప్రముఖ రచయిత కట్టా నరసింహులు వర్ధంతిని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ బుధవారం మీడియాకు తెలిపారు. బేస్తవారం 15 05 25 సాయంత్రం నాలుగు గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. సాహితీ మిత్రులు, తెలుగు భాష అభిమానులు, కళాకారులు ,కవులు, రచయితలు, చరిత్రకారులు, విద్యార్థులు, ప్రజలు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాల పరిశీలన

పీలేరు మే 14 ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ డిపార్ట్మెంట్ కడప ఆర్.జే.డి ఏ.శ్రీనివాసులు బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర మరియు బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ సప్లిమెంటరీ పరీక్షలు2025 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష కేంద్రాలలో జరిగిన ఏర్పాట్లను విపులంగా పరిశీలించారు. కేంద్రాలలో ఉన్న సదుపాయాలు, విద్యార్థులకు అందించాల్సిన మౌలిక సౌకర్యాలు, ప్రశాంతమైన పరీక్ష వాతావరణం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. పరీక్షల నిర్వహణ పట్ల ఆర్‌జేడి శ్రీనివాసులు సంతృప్తిని వ్యక్తం చేశారు. పరీక్షలు సజావుగా నిర్వహణకు కృషి చేస్తున్న అధికారులను అభినందించారు. పరీక్షల నిర్వహణలో మరింత నిబద్ధతతో వ్యవహరించాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూపరింటెండెంట్లకు ఇతర సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్లు వై.వెంకటరెడ్డి, బి.రెడ్డప్ప, డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ సభ్యుడు నాగ సురేష్, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యుడు భాస్కర్, డిపార్ట్మెంటల్ అధికారులు వెంకటరమణ, బాలకృష్ణ, మహిళా పోలీస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బందికి అడ్వాన్స్ పేమెంట్ పంపిణీ

వేంపల్లె మే,14(ప్రభాత వార్త)



గత ఐదు నెలల నుంచి పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో బుధవారం సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు తన సొంత నిధులతో రూ. 10 లక్షల నగదును డీఎల్పిఒ చేతుల మీదుగా సిబ్బందికి అందజేశారు. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అడ్వాన్స్ పేమెంట్ కింద ఈ నగదు మొత్తాన్ని ఆయా సిబ్బందికి పంపిణీ చేశారు. సర్పంచ్ తమ సమస్యల పట్ల స్పందించి తన సొంత నిధులు తమకు ఇవ్వడం సంతోషంగా ఉందని సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# స్కూల్ అసిస్టెంట్లను ప్రైమరీ పాఠశాలలకు పంపడం సరికాదు




**మదనపల్లి క్రైమ్, మే 14 ప్రభాతవార్త.**

పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన జీవో 19 ప్రకారం మిగులు స్కూల్ అసిస్టెంట్లను మోడల్ ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా మార్చడాన్ని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర అధ్యక్షుడు శవన్న గారి బాలాజీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది స్కూల్ అసిస్టెంట్లకు డీమోషన్ ఇవ్వడమేనని ఆయన స్పష్టం చేశారు. వారికి పై స్థాయి పదోన్నతులు కల్పించాలే కానీ ఇలాంటి నిర్ణయాలు సరికావన్నారు. మదనపల్లెలోని ఆపస్ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు శ్రీ నరసింహులు అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయుల అవగాహన కార్యక్రమంలో ఎస్. బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బదిలీలు, పదోన్నతులు, రీఅపోర్షన్ సీనియార్టీ జాబితాలు, వెబ్ కౌన్సిలింగ్ తదితర అంశాలపై ఆయన ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ, 19 జీవోలో తొమ్మిది రకాల పాఠశాలలను చూపడం అసంబద్ధమన్నారు. ప్రాథమిక పాఠశాలలకు ఉపాధ్యాయుల కేటాయింపు సరిగా లేదని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఎస్జీటీని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిగులు స్కూల్ అసిస్టెంట్లను ఉన్నత పాఠశాలలు మరియు యూపీ పాఠశాలలకు మాత్రమే కేటాయించాలని, మోడల్ ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా ఎస్జీటీలకు పీఎస్ హెచ్ఎంలుగా పదోన్నతులు ఇచ్చి భర్తీ చేయాలన్నారు. సమాంతరంగా తెలుగు మీడియం కొనసాగించాలని, విద్యార్థుల సంఖ్య 45 దాటితే రెండవ సెక్షన్‌గా పరిగణించి, ఆ తర్వాత ప్రతి 30 మందికి ఒక సెక్షన్ కేటాయించాలని ఆయన సూచించారు. జిల్లా అధ్యక్షుడు నరసింహులు మాట్లాడుతూ ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి తగినంత మంది స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కేటాయించాలని డిమాండ్ చేశారు. నూతనంగా విడుదల చేసిన లీప్ యాప్‌లోనే బదిలీలకు దరఖాస్తు చేసుకోవడానికి మరియు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుకు ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని, అన్ని కేడర్లకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 253 జీవోను రద్దు చేసి ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు ఇవ్వాలన్నారు. రేషనలైజేషన్ పాయింట్ల కేటాయింపులో రెండుసార్లు వరుసగా రేషనలైజేషన్‌కు గురైన ఉపాధ్యాయులకు మరియు పదోన్నతిపై వెళ్లి ప్రస్తుతం రేషనలైజేషన్ అవుతున్న ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ఆదరణ పాయింట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్జీటీలకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర మీడియా ఇంచార్జ్ రెడ్డి రాజేశ్వరి, జిల్లా కార్యదర్శి రెడ్డి శేఖర్, నాయకులు సిద్ధారెడ్డి, రమణ, కొండారెడ్డి, గిరీష్, గోపాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెల్లాలలో వైభవంగా శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం

**భక్తులతో కిటకిటలాడిన వెల్లాల.. ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ సంజీవరాయ, శ్రీ చెన్నకేశవ, శ్రీ భీమలింగేశ్వర స్వామి**





**రాజుపాళెం, మే 14, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం మూలవిరాట్ శ్రీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవం కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రత్యేక అలంకరణతో చూడముచ్చటగా ముస్తాబైన రథం పైన శ్రీ దేవి, భూదేవి సమేతుడై శ్రీ చెన్నకేశవ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ రథోత్సవం దేవదాయశాఖ ఏసి మల్లికార్జున ప్రసాద్, ఈఓ వెంకట రమణ, ఉత్సవ కమిటీ చైర్మెన్ జి.ఎల్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో భక్తుల జయజయ గోవిందనామ స్మరణలతో ఎంతో గొప్పగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా వేద పండితుల మంత్రోచ్ఛరణలతో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్రంలోని శ్రీ సంజీవరాయ స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తుల సౌకర్యార్థం దేవదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు గావించారు. ఎస్ఐ కత్తి వెంకటరమణ పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోట మహేశ్వర్ రెడ్డి, సి.పురుషోత్తం రెడ్డి, సుబ్బిరెడ్డి, ట్రైనీ డీఎస్పీ భావణి, రామసుబ్బారెడ్డి, కిశోర్‌కుమార్ రెడ్డి, వెంకట రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలలో మొదటి బహుమతి సాధించిన చౌటపల్లె ఎద్దులు






**రాజుపాళెం, మే 14, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో బుధవారం బ్రహ్మోత్సవాలలో భా గంగా మూలవిరాట్ శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవంను పురస్కరించుకొని నిర్వ హించిన సీనియర్ వృషభరాజముల బండలాగుడు పోటీలు ఉత్కంఠభరితంగా చూపరులకు ఎంతో ఉత్సాహంను నింపిన పోటీలలో మొదటి బహుమతి చౌట పల్లె(ప్రొద్దుటూరు)కు చెందిన మార్తల చంద్ర ఓబుళరెడ్డి ఎద్దులు సాధించాయి. ఈ పోటీలలో మొదటి బహుమతి రూ.1లక్షా 10వేలు చౌటపల్లె ఎద్దులకు దక్కగా, రెండవ బహుమతి రూ.75వేలు పెద్దకొట్టాల ఎద్దులకు, మూడవ బహుమతిగా రూ.50 వేలు గుంపరమానుదిన్నె ఎద్దులకు, నాలుగవ బహుమతి రూ.30వేలు పాతూరు ఎద్దులకు, ఐదవ బహుమతి రూ.20వేలు ను ఇసుకపల్లె ఎద్దులకు దక్కాయి. ఈ పోటీలో ఐదు కాండ్ల ఎద్దులు మాత్రమే పాల్గొనగా వారందరికి బహుమతి దక్కటంతో పాటు ఇంకా రెండు బహుమతులు మిగిలాయి. ఈ కార్యక్రమంను తిలకించుటకు ఆడ, మగ తేడా లేకుండా పెద్దఎత్తున ప్రజలు పాల్గొని పోటీలు జరుగుతున్న సమయంలో బండలాగుతున్న ఎద్దుల ప్రదర్శనను బట్టి కేరింతలు, కేకలతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల రాఘవరెడ్డి, తోట మహేశ్వర రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మెన్ జీ. ఎల్ నారాయణ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, రాం భూపాల్ రెడ్డి, సుబ్బిరెడ్డి, కిశో ర్‌కుమార్ రెడ్డి, నాగయ్యానాయుడు, బహుమతి దాతలు వారి కుటుంబ సభ్యులు ముఖ్య అతిధులతో కలిసి ఎద్దుల యజమానులకు బహుమతులు అందించారు. వ్యాఖ్యాత చంద్రమోహన్ రెడ్డి పోటీలు జరుగుతున్న విధానంను ఎద్దుల బల ప్రదర్శనను ఉత్సాహభరితంగా వివరిస్తూ తిలకించేవారికి జోష్‌ను నింపిన విధానం ఎంతగానో అందరిని అలరించింది.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**బద్వేలు, మే 14, ప్రభాతవార్త**

బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలం రాచాయపేట రైతు సేవా కేంద్రం లో ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్,25 ప్రణాళిక పై బుధవారం గ్రామ స్థాయి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రకృతి వ్యవస్యాయ, ప్రవీణ్ కుమార్, అదనపు ప్రాజెక్ట్ మేనేజర్ వై. వసంత కుమారి, గ్రామ సర్పంచ్ శ్రీ నాగేంద్ర, ఆదర్శ రైతులు, మహిళా రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,వెలుగు సిబ్బంది,రైతులు పాల్గొన్నారు. ర్యాలీ నిర్వహణ, 7 మంది ఉత్తమ రైతులకు శాలువ, పూల మాల తో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజ మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబించాలి తద్వారా భూమి సారవంతం అవుతుంది, పెట్టుబడి వ్యయాన్ని గణనీయంగా తగ్గించుకుంటూ సుస్థిర భూసారాన్నికాపాడుకుంటూ అధిక దిగుబడి, నాణ్యమైన ఉత్పత్తులు పొందాలి..365 రోజులు హరితహారం, పిఎండిఎస్ కిట్లను తయారుచేసి వేసవిలో కూడా నవ ధాన్య సాగు చేయాలని రైతులకు సూచించారు. వివిధ రకాల క్రాప్ మోడల్స్, న్యూట్రి గార్డెన్స్ వేసుకోవాలి. అదనపు డిపిఎం వసంత కుమారి మాట్లాడుతూ గ్రామ సమాఖ్య ల ద్వారా ప్రకృతి వ్యవసాయ స్నీ విస్తరిస్తున్నట్లు తెలిపారు. కా షాయములు, ద్రావణాలు సొంతంగా తయారు చేసుకోలేని రైతు లకు కషాయాల దుకాణము ఏర్పాటు ద్వారా అందుబాటులో ఉంచుతారు అని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకుండా ప్రతి రైతు ప్రకృతి వ్యవస్నాయ చేపట్టాలని, గ్రామ,మండల సిబ్బంది ద్వారా రైతు సేవా కేంద్రం వేదికగా సలహాలు, సూచనలు అందిస్తున్నారు అని తెలిపారు.కుళ్లిన పశువుల ఎరువులు వాడితే సేంద్రియ కర్బనము భూమిలో పెరుగుతుంది. వాన పాముల వృద్ధి చెందుతుంది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకృతి వ్యవసాయ విధానాలు ఎంతగానో దోహద పడుతుంది. జిల్లా లోని 36 మండలాల్లో 257 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయము అమలులో ఉంది అని తెలిపారు. రైతులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ,సందేహాల ను నివృత్తి చేయడం జరిగింది. గౌరవ సర్పంచ్ మాట్లాడు తూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సేవలను కొనియాడారు.



# సైంధవలవణం మంచిది..

ఉప్పు వీలైనంత తగ్గంచమని పదేపదే హెచ్చరిస్తోన్న ఆహార నిపుణులు సైంధవ లవణం చాలా మంచిదని చెబుతున్నారు. పెద్ద పెద్ద చెఫ్‌లు ఇది ఆరోగ్యకరమని, కొన్ని వంటల్లో ప్రత్యేకంగా దీన్నే ఉపయోగించమంటున్నారు. ఇంతకీ సైంధవ లవణం ఎందుకు మంచిదో, దాని వల్ల ఏమేం లాభాలున్నాయో చూద్దాం.

పింక్‌సాల్ట్‌లో సోడియం, క్లోరైడ్, సల్ఫర్, ఐరన్, పొటాషియం,మెగ్నీసియం, మాంగనీస్, కాపర్, జింక్‌లు ఉన్నాయి. మామూలు ఉప్పు వాడటం వల్ల వచ్చే అనారోగ్యాలు దీని వల్ల రావు. సైంధవలవణాన్ని ఉపయోగించడం వల్ల ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. కీళ్లనొప్పులు, మెకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగి స్తుంది. సాధారణ ఉప్పుతో పోలిస్తే ఇందులో సోడియం పరిమాణం తక్కువ. కనుక శరీరంలో సోడియం పేరుకోదు. ఇది ఒంట్లో పేరుకున్న కొవ్వును కరిగిస్తుంది. కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచి, జుట్టు రాలకుండా కాపాడుతుంది. శరీరంలో చేరిన అనేక రకాల సూక్ష్మక్రిములను నశింపచేస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఎనీమియాతో బాధ పడుతున్న వారికి ఎంతో మేలు చేస్తుంది. గృహచిట్కాల్లో ఇదిముందుంటుంది. కడుపునొప్పి,మలబద్ధకం, గుండెమంట, కడుపుబ్బరం లాంటి ఇబ్బందులను నివారిస్తుంది.



## నిత్య కళ్యాణ దేవత మూర్తుల బ్రహ్మోత్సవాలు



**కమలాపురం మే 14 ప్రభాతవార్త**

మండలం పరిధిలోని శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో వెలిసిన నిత్య కళ్యాణ దేవతామూర్తులు శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, సంజీవిని మూలిక సహిత వీరాంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భక్తాదులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు మాడవీధులలో దేవతామూర్తుల ఊరేగింపు ఉత్సవం కనుల పండువగా జరుగుతోంది. గత నాలుగు రోజులుగా వేదపండితుల మంత్రాల తో హోమ అర్చనలతో ఆలయ ప్రాంగణం మారు మోగుతోంది. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఆలయ ప్రధాన సేవకులు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆలయ సేవాకర్తలు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రపంచంలో ఎక్కడా లేని దేవతా మూర్తులు ఇక్కడ వెలియడం జిల్లాకే తల మాణిక్య మన్నారు. ఆలయంలో దేవతా మూర్తులకు భక్తిశ్రద్ధలతో పూజా సేవలు నిర్వహిస్తున్నారు గుంటూరు కు చెందిన సలక్షణ ఘనాపాఠి వంశీకృష్ణ ఆయన శిష్య బృందం బ్రహ్మోత్సవ విశేష పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే చివరి రోజున ఉదయం మండప అర్చకులు సర్ప సూక్త పారాయణం, సమస్త పరివార దేవతామూర్తుల హోమాలు, పూర్ణాహుతి పంచామృత స్నానం, మహా కుంభాభిషేకం, చక్ర స్నానం, మహా నైవేద్యం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదాలు అంతేకాక అన్నదాన కార్యక్రమం, బండ లాగు పోటీలలో ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మే 24,25 తేదీల్లో

# జెవివి పిల్లల కథా వర్క్ షాప్



**ప్రొద్దుటూరు అర్బన్, మే 14 ప్రభాతవార్త :**

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పిల్లల కథారచనలో సృజనాత్మకతను పెంచేందుకు కథా వర్క్ షాప్ ను "కథా వసంతం 2కె25" పేరుతో ఈనెల 24, 25 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జెవివి ఉపాధ్యక్షులు వేంపల్లి రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా కథా వసంతం పోస్టర్ ను స్థానిక జెవివి ఆఫీసు నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో కథల పట్ల ఆసక్తి పెంచేందుకు, వారి రచనా నైపుణ్యాలను పెంచేందుకు ఈ వర్క్ షాప్ ఉపయోగపడుతుందని అన్నారు. 10 నుంచి 16 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు ఈ కార్యక్రమంలో కథలు ఎలా రాయాలి, రాసేక్రమంలో అందులో ఏఏ అంశాలు ఉండాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి అనే అంశాలపై బాల సాహిత్య రచయితలు వారికి మెలకువలు తెలుపుతారని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి ఉన్న పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. వర్క్ షాప్ ని రాదలచిన పిల్లలు 9705432038, 9705333305 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కథా వర్క్ షాప్ రెండు రోజులు స్థానిక ప్రొద్దుటూరులోని శివాలయం పక్కన ఉన్న నందిని క్లాత్ మార్కెట్ నందు గల జెవివి ఆఫీసు నందు జరుగునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కవి మహమూద్, జెవివి జిల్లా గౌరవ సలహాదారులు గోపీనాథ్ రెడ్డి, నాయకులు ఈశ్వరయ్య, మధుసూదన్ రెడ్డి, దేవానంద్, శిరీష, హాసిని, జుబేదా, గురు చందన, సోయబ్, భరత్ నరసింహ, గురు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాణవన పంటలకు

# లబ్ధిదారులను గుర్తించండి

**దువ్వూరు, మే 14, ప్రభాతవార్త:**

మండలంలో ఉపాధి హామీ పథకం కింద ఉద్యాణవన పంటలకు రాయితీలు వస్తాయని అందువద్ద సాగు చేసే రైతుల లబ్దిదారుల జాబితాను తయారు చేయాలని ఇంచార్జ్ ఎంపీడీఓ హరికృష్ణ, ఏపీఓ లక్ష్మీ నారాయణలు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యాణవన పంటలు అయిన నిమ్మ, అరటి, బొప్పాయి, చీని తోటలు అలాగే టమోట తదితర పంటలకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. ఈ పథకం రైతులకు ఎంతో ఉపయోగకరమైనదని దీనిని రైతుల దృష్టికి తీసుకువెళ్లి లబ్దిదారులుగా గుర్తించాలన్నారు. అలాగే ఉపాధిలో జరుగుతున్న వివిధ రకాల పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈసీ ప్రియాంక, సిబ్బంది పాల్గొన్నారు.



## రాజంపేట అర్బన్ ఎస్సై బదిలీ

**కొత్తగా ఇక్కడకు ఇద్దరు ఎస్ఐలు**

**రాజంపేట అర్బన్, మే14 ప్రభాతవా ర్త**

రాజంపేట అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా పనిచేస్తున్న వి.లక్ష్మీ ప్రసాద్ రెడ్డిని రైల్వేకోడూరుకు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా రాజంపేట అర్బన్ కు అన్నమయ్య జిల్లా వి ఆర్ లో ఉన్న పి.వెంకటేష్, ఎం.రామదాసు లను నియమిస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. నేడో, రేపో వారు ఇక్కడ బాధ్యతలు స్వీకరించనున్నారు.

## చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య

**రాజంపేట అర్బన్, మే14 ప్రభాతవా ర్త**



రాజంపేట పట్టణం కి రామ్ నగర్ కు చెందిన వివాహిత పోలి చెరువులో దూకిఆత్మ హత్య చేసుకుంది.మద్యానికి బానిసైన భర్త తో భార్య నరసమ్మ (45) గొడవ పడింది. దీంతో భర్త వెళ్ళిపోయాడు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన భర్త ఇంటికి రాడనే మనస్తాపంతో చెరులోకి దూకి ఆత్మ హత్యకు పాల్పడింది. రాజపేట అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎర్రచందనం కేసుల్లోని నిందితులకు కౌన్సిలింగ్



**సిద్దవటం మే 14 ప్రభాతవార్త.**

ఎర్రచందనం అక్రమ రవాణాకు సంబంధించిన పాత కేసుల్లో నిందితులకు మార్గదర్శకం ఇవ్వడానికి సిద్దవటం అటవీశాఖ ఒక సానుకూల ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది. సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌన్సిలింగ్ సమావేశంలో రేంజర్ బి.కళావతి పాల్గొన్నారు. ఇకనైనా సత్ప్రవర్తనతో మెలగాలని పాత ఎర్ర చందనం కేసుల్లోని నిందితులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప జిల్లా డిఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు పాత కేసుల్లోని ముద్దాయిలకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. డబ్బులకు ఆశపడి, ప్రలోభాలకు గురై మళ్ళీ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రపంచంలోనే అత్యంత విలువైన ఎర్రచందనాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎర్ర చందనం అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించమని హెచ్చరించారు. ఇటీవల ఎర్రచందనం కేసుల్లోని పలు తీర్పుల్లో తిరుపతి ఎర్రచందనం ప్రత్యేక కోర్టు జడ్జి ముద్దాయిలకు జైలు శిక్ష లతో పాటుగా భారీ జరిమానాలు విధించారని ఆమె గుర్తు చేశారు. అటవీ చట్టాలు ఎంత కఠినంగా ఉన్నాయో, ఎర్ర చందనం స్మగిలింగ్ ఎంత తీవ్రమైనా నేరమో జడ్జి విధించే శిక్షలను బట్టి అర్థమవుతుందన్నారు. యువతకు ఎర్రచందనం స్మగ్లింగ్ కు పాల్పడిన వారిపై తీసుకునే చర్యలు, విధించే శిక్షలు, పర్యావరణానికి కలిగే నష్టం వంటి విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎర్రచందనానికి సంబందించిన ఏదయినా సమాచారం ఉంటే తమకు తెలపాలని, సమాచారం ఇచ్చే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని రేంజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, సెక్షన్ అధికారి సురేష్ బాబు, బీటు, సహాయ బీటు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమాంబ కళ్యాణ మహోత్సవం



**సిద్దవటం మే 14 ప్రభాతవార్త.**

సిద్ధవటం మండలంలోని మాచుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమాంబ కళ్యాణం బుధవారం సాయంత్రం వైభవో హితంగా జరిగింది శ్రీ రేణుక ఎల్లమాంబ తిరుణాల సందర్భంగా బుధవారం సాయంత్రం చెన్నూరు మండలం శేషన్న గారి పల్లె గ్రామానికి చెందిన అనుగోలు చిన్న ఎల్లయ్య కుమారులు అను గోలు మల్లికార్జున, ఎల్ల ప్రసాద్ ల ఆధ్వర్యంలో శ్రీ జగజ్జీని శ్రీ రేణుక ఎల్లమాంబ సమేత జమదగ్ని మహారాజు ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహోత్సవము జరిపించారు అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా అమ్మవారికి గణపతి పూజ, పుణ్యాహవాచనం , యజ్ఞోవ విధారణ కంకణ ధార, జిలకర బెల్లం, మాంగల్య ధారణ, ముత్యాల తలంబ్రాలు వంటి పూజ కార్యక్రమాలను నిర్వహించి వేద పండితులు రంగ సముద్ర మల్లికార్జున శర్మ,, ప్రదీప్ శర్మలు వేదమంత్రాల మధ్య మంగళ వాయిద్యాలతో అమ్మవారి కళ్యాణం జరిగింది అనంతరం ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం జరిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## శివశంకరమ్మ ను పరామర్శించిన తులసి రెడ్డి

**వేంపల్లి:మే 14:(ప్రభాత వార్త)**



డీఎంకే పార్టీ కడప జిల్లా మాజీ అధ్యక్షులు గూడూరు రామ చంద్ర సతీమణి ,వృషభ చలేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యురాలు శ్రీమతి గూడూరు శివశంక రమ్మ ఇటీవలనే గుండెకు శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చారు.కాంగ్రెస్ నాయకులు రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం,నారాయణ,వినయ్ శివసంకరమ్మను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.





రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా

నందలూరు, ఓబులవారిపల్లె, వీరబల్లి
మొలకలచెరువు, బి కోత్తకోట, సంబేపల్లె
పెద్దతిప్పసముద్రం
రాయచోటి రూరల్, రాయచోటి అర్బన్

కడప జిల్లా

కడప క్రైం, కడప కలెక్టరేట్, సికెదిన్నె
వల్లూరు, కల్సపాడు, మైదుకూరు రూరల్
అట్లూరు, వేముల, మైలవరం
జమ్మలమడుగు రూరల్, పులివెందుల రూరల్

ఇంటర్వ్యూ తేదిలు : 15.05.2025 నుండి 20.05.2025 వరకు
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086